చరిత్రకందని చిత్రకథ

# రత్నపరీక్ష



- డాక్టర్ లత

"హిజ్ హైనెస్ ఆసఫ్‌జా ముజాఫర్ ఉల్ముల్క్ మీర్ ముమాలిక్ నిజాముల్ ముల్క్ నిజాముద్దౌలా నవాబ్ మీర్ మహబూబ్ ఆలీ ఖాన్ బహదూర్ ఫతేజంగ్ నిజామ్ ఆఫ్ హైద్రాబాద్" అన్నాడు ముమ్మార్లు వంగి సలాం కొడుతూ మహేంద్ర ప్రసాద్. ఆ మాటకి మహబూబ్ ఆలీఖాన్ (ఆరవ నిజాము) నవ్వుతూ—

"ఫెయిత్‌ఫుల్ ఆలీ టు—బ్రిటిష్ మర్చి పోయావేం, రాజాసాబ్? నేను రాజుగా నీతో మాట్లాడటం లేదు. మీసుట్టైన బాల్య స్నేహితుడిగా మాట్లాడుతున్నాను" అన్నాడు. ఆయన నవ్వు ఉన్నా విషాదం ధ్వనించింది.

"షహజాదా..."

"ఆ పిలుపు కూడా వద్దు, ప్రసాద్! మహబూబ్ అను చాలు. ఈ మర్యాదలూ, ధన వైభవాలూ ఆత్మీయుల్ని దూరం చేస్తున్నాయ్. మనసుకి శాంతిలేదు. జీవితం ఎటు పోతోందో అర్థం కావటం లేదు. బ్రతుకు బరువైపోతోంది."

"హుజూర్! ఏమయింది? ఈ సేవకుడు వినవచ్చునా?"

"వినవచ్చును. ఆబిద్! ఆ రత్నం ఇటు తీసుకురా...ప్రసాద్‌జీ! పదిరోజుల కిందట జాకబ్ అనే యూదు వర్తకుడు ఈ రత్నాన్ని అమ్మకానికి తెచ్చాడు...కొన్నాను. వాడు డబ్బు తీసుకుని కూడా ఇవ్వలేదని అంగ్రేజీ రెసిడెంటుతో మొర పెట్టాడు. దానికి నేను సాక్ష్యం చెప్పకపోతే ఆబిద్‌ని ఉరి తీస్తారు—ఇదీ కథ."

"హుజూర్! మీరు సాక్ష్యానికి వెళ్ళకూడదు."

"మహబూబ్ ఆలీఖాన్ ఫెయిత్‌ఫుల్— ఆలీ—టు—బ్రిటిష్ అంటే ఇంకో అర్థం లేదు అని. వెళ్ళక ఏం చేయను? పేష్కారు కిషన్ ప్రసాద్ డబ్బు లేదంటున్నాడు. మంత్రి, వికారుల్ ఉమ్రాసాహెబ్ అరవై లక్షలు పెట్టి ఫలక్—నుమా మహల్ కట్టి ఖజానా ఖాళీ చేసి దాన్ని నాకు అంటగట్టాడు పోదరి. ఆర్థిక స్థితి ఇలా ఉంది. ఫలక్ నుమా అందమే అందం..." ఆయన మాట పూర్తి కాకుండానే జాకబ్ వజ్రం తెచ్చాడు ఆబిద్. దాన్ని చూస్తూనే మహేంద్ర ప్రసాద్ వణికి పోయాడు. మహబూబ్ ఆలీఖాన్ దీన్ని గ్రహించి పరమశాంతంగా—

"క్యా హువా, రాజాసాబ్" అన్నాడు.

"మెహబూబ్ జీ...తమరు మా హిందూ ధర్మ శాస్త్రరీత్యా మహారాజులైనా మనుష్య మాత్రులు దీన్ని ముట్టుకోవద్దు—రత్నపరీక్షకుడిగా చెబుతున్నాను" అన్నాడు మహేంద్ర ప్రసాద్.

"ఎందుకని?"

"హుజూర్! చిత్తగించండి...ఇదీ, భద్రాద్రి రాముని మెళ్ళో ఉన్న వజ్రమూ, ఇంకో వజ్రమూ ఒక్క చోటే దొరికినయ్. శ్రీరాముడి మెళ్ళో వజ్రాన్ని పెట్టు దొర అనే ఇంగ్లీషువాడు కొనేసుకు పోయి లండన్‌లో పాతబెట్టించాడు. ఇంతలో అతని కొడుకు చనిపోయాడు. భార్య లేచిపోయింది. పెట్టుదొరకి పిచ్చెక్కింది. మెల్లగా అది ఫ్రాన్స్ చేరింది. అక్కడ కొంతమందిని పొట్టన పెట్టుకుంది. ఇప్పుడు ఎక్కడ ఉందో తెలియదు. మరో వజ్రం బహదూర్ షా చక్రవర్తిని రాజ్యభ్రష్టుణ్ణి చేసిందనీ, ఆయనతోబాటు రంగూను చేరి ఆయన మరణానంతరం ఏమయిందో తెలియలేదని అంటారు. మూడోదీ ఈ హైతాబ్—ఇది పేష్వా నారాయణ రావుకి ప్రేమపాత్రమైనది. ఆయన దీన్ని భవానీదేవికి ఇవ్వాల్సింది పోయి—దీని అందానికి మురిసి...అమ్మవారికి ఇవ్వకుండా తన కిరీటంలోనే పొదిగించాడు. మూడు నెలలు తిరక్కుండా హత్య కావించబడ్డాడు. ఈ జాకబ్‌కి ఎలా వచ్చిందో తెలియదు. ఇది విలువలో కోహినూర్‌తో సమానమైనా, కోహినూర్ కాదు."

"ఎందుకని, దోస్త్?"

"హుజూర్! ఈ రత్నశాస్త్రం విచిత్రమయింది. కొన్ని లక్షల, కోట్ల సంవత్సరాలు ఇసుకలో ఉండి అనేక మయిన రసాయనిక మార్పులు పొంది మహా వజ్రాలుగా పైకి వస్తాయి. అంతకుముందు వాటి మూల రూపాలు ఏమయి ఉంటాయో ఊహించటమే రత్నశాస్త్రం. సామాన్యంగా వజ్రాలు విష పూరితం. కొన్ని కావు. అవి ఉండటమే ఐశ్వర్యం. శమంతకమణి అలాంటిదే— మీకు కృష్ణ భగవానుడి కథలు తెలుసు గనుక చెబుతున్నాను. చాలా వజ్రాలు విషమే. వాటిని అంటి పెట్టుకుని విషమే కాక, కొన్ని ఆత్మలు ఉంటాయి. ఈ ఆధునిక యుగంలో మీరు నమ్మకపోవచ్చుకాని, యథార్థమంతే."

"ప్రసాద్‌జీ! ఇదంతా వినటానికి 'అరేబియన్ నైట్స్' కథలా ఉంది గాని..." నవ్వుతూనే సందేహం వెలిబుచ్చాడు మహబూబ్ ఆలీఖాన్.

"ఇవి కట్టుకథలు కావు. మేము వంశపారంపర్యంగా రత్న పరీక్షకు పేరొందాం. మా నాయనగారు చెప్పింది ఇది. ఈ మూడు హైతాబ్లూ శమంతకమణితోపాటు అయిదు వేల సంవత్సరాల కిందటే బయట పడినాయి. సాత్రాజితుని అయిన శమంతకమణి కృష్ణ నిర్యాణంతో అయిపు లేకుండా పోయింది. అంతవరకూ శమంతక మణి ప్రభావం వల్లనూ, కృష్ణ భగవానుడి ఉనికి వల్లనూ ఈ రత్నాల ప్రభావం కనపడలేదు. కృష్ణుని అనంతరం ద్వారకా నగరం సముద్రంలో మునిగిపోయింది. కాని అంతకుముందే ఈ మూడు హైతాబ్లూ కృష్ణుడి జనానాతోబాటు హస్తినాపురం చేరాయి. ధర్మరాజు అనంతరం రాజ్యపు పరీక్షిత్తు తన కిరీటంలో పెట్టి పొదిగాడు. ఆయన పాము కరిచి చనిపోయాడు. ఆయన కొడుకు జనమేజయుడు సర్పయాగం చేసి, వాటితో ఈ రత్నాన్ని యాగంలో పోశాడు. అప్పుడు భగవంతుడు తన్ను నాగనమ్రుడుడు పెట్టి ధరించరాదని ఫర్మాన్ చేశాడు. అలాగే ఈ రత్నాలు ఎక్కడ చేరితే అక్కడ నాశనంగా ఉంది. రత్న పరీక్షకులు చెప్పిన మాటలు రెండో రత్నాన్ని రాముడి మెళ్ళో వేశారు గోల్కొండ నవాబులు. అయినా కొన్నాళ్ళు ధరించి సరికే వాళ్ళ రాజ్యం అంతరించింది. అదే పెట్టుదొర వజ్రం— మరో వజ్రం మొఘల్ చక్రవర్తుల దగ్గరికి చేరింది. కొండపల్లి అంతకుముందే మొగల్ ఖజానాలో ఉందని దాని వల్లనే మొగలాయీ వంశాలు అప్పుడప్పుడూ తండ్రీ కొడుకులూ కొట్టుకున్నారని. బహదూర్‌షా చక్రవర్తి ధరించి రాజ్యభ్రష్టుడైనాడని అంటారు. దాన్ని బహదూర్ అంటారు. అది ఏమైందో తెలియదు. గాని మన సాలార్‌జంగ్ కుటుంబంలో ఉందని వార్త. ఇక ఈ మూడో హైతాబ్. దీని అసలు పేరు భవాని. దీనిమూలానే పేష్వా నారాయణరావు హత్య కావించబడ్డాడు. ఇది ఆనాటి కాలంలో పార్వతి దేవి భవాని దేవి మెడలో ఉంది. నారాయణ రావు రాజని గదా అని దాన్ని ధరించాడు. మృత్యువు పాలయినాడు. ఇప్పుడా భవాని వజ్రమే జాకబ్ వజ్రమైంది — ఈ మూడు వజ్రాలకూ ఇప్పటి పేర్లు పెట్టు—బహదూర్—జాకబ్. ఒకటి సాలార్‌జంగ్ సాబ్ దగ్గర ఉండటం నిజమైతే రెండు హైతాబ్లు హైదరాబాద్‌కు చేరాయి. ఇదేదో వినాశానికే వచ్చింది" అన్నాడు మహేంద్ర ప్రసాద్.

"అచ్చా రాజాసాబ్! ఈ రత్నం ... మా జాకబ్ హైతాబ్ విలువ ఎంత?"

"దీని విలువ కట్టలేను హుజూర్."

"మరి దీన్నేం చేయమంటారు?"

"పేపర్ వెయిట్‌గా వాడండి. ఇది వజ్రానికి ..."

"రాజ్యం పోవటంటారు. మాయని అన్నాయం కానీ పరిసపాయి రాజుల చేతికే ఇది రావటం ఆశ్చర్యం" అని పూర్తిచేశాడు మెహబూబ్ ఆలీఖాన్.

"చిత్రమేకాని ఆశ్చర్యం కాదు హుజూర్" అన్నాడు మహేంద్రప్రసాద్ లేచి ముమ్మార్లు సలాం చేస్తూ.